ప్రజా పోరాటాలకు సిద్ధంగా వుండాలి

విశాలాంధ్ర బ్యూరో– అనంతపురం : సీపీఐ వంద సంవత్సర వేడుకలు సవంత్సరం పాటు జిల్లా వ్యాప్తంగా సీపీఐ శ్రేణులు ఆనందోత్సాహాలతో జరుపుకోవడం జరిగింది. అదే ఉత్సాహంతో గురువారం నూతన సంవత్సర వేడుకలు సీపీఐ కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, డి.జగదీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి.జాఫర్, జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి, జిల్లా కార్యదర్శి, కార్యవర్గ సభ్యులు కార్యకర్తల సమక్షంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బారీ స్థాయిలో ఉదయాన్నే సీపీఐ కార్యాలయానికి చేరుకుని రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి.జాఫర్, పాళ్యం నారాయణస్వామికు శుభాకాంక్షలు తెలిపారు. మిఠాయిలు, పుష్పగుచ్ఛాలు అందించారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ కొత్త ఏడాదిలో ప్రజల ంతా సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. సంవత్సరంలో జనవరి 18న ఖమ్మంలో జరిగే సీపీఐ వంద సవంత్సరాల వేడుకకు అనంతపురం జిల్లా నుండి పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు. విజయోత్సవ సందర్భంగా సీపీఐ అగ్ర నాయకత్వం ఇచ్చే పిలును అందుకొని ప్రజా పోరాటాలకు సిద్ధంగా వుండాలని జగదీష్ కోరారు. డి.జగదీష్, సి.జాఫర్, పాళ్యం నారాయణస్వామి జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

విశాలాంధ్ర–కళ్యాణదుర్గం: బ్రహ్మసముద్రం మండలం సంతే కొండాపురం గ్రామంలోని ఎస్సీ కాలనీ ప్రజలు ఎన్నేళ్లుగా ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. ఈ సమస్యను తీర్చేందుకు ఏర్పాటు చేసిన అదనపు నీటి ట్యాంక్‌ను గురువారం ఘనంగా ప్రారంభించారు. కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ మల్లెల వనిత మల్లికార్జున చొరవతో ఈ నీటి ట్యాంక్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు, గ్రామ సర్పంచ్ మల్లెల వనిత మల్లికార్జున, సింగిల్ విండో అధ్యక్షులు అంకె ఓబులేష్ హాజరై ట్యాంక్‌ను ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఆ కృషిలో భాగంగానే ఈ అదనపు నీటి ట్యాంక్ ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ప్రజల ప్రాథమిక అవసరాలు తీర్చడమే లక్ష్యంగా గ్రామ పంచాయతీ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మంత్రికి వెల్లువెత్తిన నూతన సంవత్సర శుభాకాంక్షలు

విశాలాంధ్ర–కూడేరు : కూడేరు మండలం టీడీపీ నాయ కులు కార్యకర్తలు సర్పంచులు తదితరులు గురువారం నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు శాఖ మాత్యులు పయ్యావుల కేశవకు మండల వ్యాప్తంగా భారీ సంఖ్యలో ఆయా గ్రామాల నుండి తెదేపా నాయకులు పూల మాలలు పుష్ప గుచ్చాలతో ఘనంగా ఆయన స్వగృహంలో సన్మానించారు. ఆర్థిక మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ కూడా తనను కలిసిన వారితో అభిమానముతో ఆప్యాయంగా మాట్లాడుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు మంత్రి కూడా వారికిప్రత్యేకంగా నూతన సంవత్సరంశుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అన్నింటా శుభాలు జరుగుతాయని, ఆశిస్తున్నామన్నారు. ప్రజలకు ఆయుష్షు, ఆరోగ్యాలు ఇవ్వాలని కోరుకున్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని,టీడీపీ పి.నారెడ్డిపల్లి గ్రామ నాయకులు నూరు కేజీల కేకు అరవకూరు గ్రామ టీడీపీ నాయకులు 50 కేజీల కేకును కట్ చేసి కార్యకర్తలకు మంత్రి పయ్యావుల శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, మాజీ జెడ్పిటిసి రామచంద్ర, మాజీ ఎంపీపీ బ్రహ్మయ్య, కూడేరు మండల కన్వీనర్ చోళ సముద్రం మురళి, కూడేరు సర్పంచ్ లలితమ్మ, చోళ సముద్రం సర్పంచ్ రమాదేవి, ఎంపీటీసీలు పార్టీ అనుబంధ సంఘాల మండల నాయకులు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, నాయకులు, సామాన్య ప్రజలు భారీగా పాల్గొని నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

రాతి దేవాలయం సందర్శించిన ఆర్థిక శాఖ మంత్రి

విశాలాంధ్ర–గుంతకల్లు : ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా గురువారం ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్.సబ్ రిజిస్టర్ సమీర్ ,డిప్యూటీ తహసీల్దార్ నారాయణస్వామి, డిప్యూటీ తాసిల్దార్ రాజ్ కుమార్, దేవాలయం సందర్శించిస్వామి అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయనకు తీర్థప్రసాదాలు అందజే శారు. ఆలయ ప్రాంగణంనీ సందర్శించారు. శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయ ధర్మకర్త తలారి తేజ మాట్లాడుతూ 1061 రోజు, జరుగుతు ందని తెలపడానికి ఈరోజు వరకు ప్రత్యేక రుచికరమైన వంటలతో వందలాది మందికి నిత్య అన్న ప్రసాదం అందించడం జరుగుతుందని అన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం, ప్రతి ఒక్క భక్తాదులు శ్రీ లక్ష్మీనారాయణ స్వామి అన్నదాన ఆశ్రమంలో భాగస్వాములు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఆలయ సిబ్బంది దేవస్థానం కమిటీ సభ్యులు అన్నదాన సేవకులు పాల్గొన్నారు.

ఉపాధి శ్రామికులకు పాయసం పంపిణీ

విశాలాంధ్ర–యాడికి: మండలంలోని వేములపాడు గ్రామపంచాయతీ లోని సోలార్‌కు పోవు రోడ్డులో కొటాలపల్లె చెన్నకేశవ స్వామి మన్యం వద్ద ఉపాధి హామీ శ్రామికులకు నూతన సంవత్సరం పురస్కరించుకొని పని ప్రదేశాలకు టీడీపీ మండల సీనియర్ నాయకులు చుక్కలూరు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో గురువారం పాయసం అందించారు. వారి తరఫున వేములపాడు ఫీల్డ్ అసిస్టెంట్ కొలిమి షరీఫ్, మైల ఆదినారాయణ చేతులు మీదుగా 130 మంది ఉపాధి శ్రామికులకు పంపిణీ చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా ఉపాధి శ్రామికు లను దృష్టిలో ఉంచుకొని పాయసాన్ని అందించడంతో చుక్కలూరు రామచంద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతి కార్మికుడు ఆనందంగా జీవించాలి

విశాలాంధ్ర–తాడిపత్రి : ప్రతి బీడీ కార్మికుడు ఆనందంగా జీవించాలని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి, ఎస్.ఎస్. నెంబర్ 5 బీడీ యజమాని నియాజ్ భాషా కోరుకున్నారు. గురువారం పట్టణంలోని ఎస్.ఎస్. నెంబర్ 5 బీడీ పరిశ్రమలో ఎస్.ఎస్. నెంబర్ 5 బీడీ యజమాని, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి నియాజ్ భాష ఆధ్వర్యంలో నియాజ్ భాష పుత్రుడు మహమ్మద్ కైసర్ నజీర్, పుత్రికలు సాద్, సమామ్, ఐరా, బీడీ కార్మికులతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసి, ఘనంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ తమ పరిశ్రమలో పనిచేసే ప్రతి బీడీ కార్మికుడు, బీడీ పరిశ్రమ సిబ్బంది సంవత్సరం అంతయు ఆయురా రోగ్యాలతో జీవిస్తూ, ఆనందంగా గడపాలని మనసారా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫాజిల్, నౌషద్, మగ్బూల్, ఇస్తాని, ఎస్సీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షుడు ఓబయ్య, బీడీ కార్మికులు పాల్గొన్నారు.

ప్రజలంతా సంతోషంగా ఉండాలి : సీపీఐ

విశాలాంధ్ర–ఉరవకొండ: నూతన సంవత్సరం 2026 సందర్భంగా ఉరవకొండ నియోజకవర్గ ప్రజలకు సీపీఐ పార్టీ తాలూకా కార్యదర్శి చెన్నరాయుడు, సహాయ కార్యదర్శి సుల్తాన్ శుభాకాంక్షలు తెలిపారు. గురువారం నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ 2026వ సంవత్సరంలో ప్రజలంతా సంతోషంగా ఉండా లని, ప్రతి ఇంటా సుఖ శాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ సంవత్సరం ప్రతి ఒక్కరి ఇంట్లో ఆనందం నింపాలని, అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు సీపీఐ నాయకులుకు కేకు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా కనక దాసు పురాణం ముక్తాయం

విశాలాంధ్ర–డి.హీరేహాళ్: మండలంలోని వసగుడ్డ గ్రామంలో కనక దాసు పురాణం గత ఎనిమిది రోజుల నుండి ఘనంగా గ్రామంలో జరిపారు. గురువారం 9వ రోజు కావడంతో గ్రామ ప్రజలు సంతోషాన్ని వ్యక్తం పరిచారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయులు గులెప్ప, శివకుమార్ వీరేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

జేఎన్టీయూను అగ్రస్థానంలో నిలుపుదాం

విశాలాంధ్ర – జేఎన్టీయూఏ : యువ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉజ్వల భవిత, ఉపాధి కల్పన, వినూత్న ఆవిష్కరణలను వేదిక నిలిచేలా.. సరికొత్తగా జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (అనంతపురం) అగ్రస్థానంలో నిలిచేలా కృషి చేస్తామని వీసీ ఆచార్య హెచ్ సుదర్శన్ రావు పేర్కొన్నారు. గురువారం ఆర్య భట్టా ఆడిటోరియంలో వీసీ, ఆచార్య ఎస్.కృష్ణయ్య, ఓఎస్‌డి వీసీ ఆచార్య ఎన్ దేవన్న, డైరెక్టర్లు భానుమూర్తి, దుర్గాప్రసాద్, సత్యనారాయణ, నాగప్రసాద్ నాయుడు, ఓటిపిఆర్ఏ డైరెక్టర్ జి.వి.సుబ్బా రెడ్డి, అనంతపురం ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య పి.చెన్నారెడ్డి క్యాలెండర్స్‌ను ఆవిష్కరించారు. అనంతరం వీసీ మాట్లాడుతూ.. సిపి ఎస్‌తో ఎక్కువమందికి పదోన్నతులు ఇచ్చిన ఘనత జేఎన్టీయూ దక్కుతుందన్నారు. వర్సిటీ అభివృద్ధికి ప్రతి ఉద్యోగి తోడ్పాటు అవసరమని తెలిపారు. 2026 సంవత్సరంలో మంచి మెరుగైన ర్యాంకింగ్ కు కృషి చెయ్యాలని తెలిపారు. ప్రతి ఒక్క ఫ్యాకల్టీ కష్ట పడి విద్యార్థులకు చదువుతో పాటు క్రమశిక్షణ నేర్పి మంచి పౌరులుగా తీర్చి దిద్దాలని తెలిపారు.రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.కృష్ణయ్య మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయంలోని ఉద్యోగులందరూ ఐక్యత స్ఫూర్తితో.. కలిసికట్టుగా ప్రగతి ప్రయాణంలో విద్యార్థుల ఉజ్వల ప్రగతికి , అభ్యున్నతకు తోడ్పాటును అందిస్తూ.. మిగిలిన విశ్వవిద్యాలయాలకు ఆదర్శంగా నిలవాలన్నారు.

ఐక్యంగా ఉద్యమించాలి

విశాలాంధ్ర – రాయదుర్గం: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి (ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ) తూట్లు పొడుస్తున్న కూటమి ప్రభుత్వాలపై ప్రజలు ఐక్యంగా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని భారత జాతీయ కాంగ్రెస్ రాయదుర్గం నియోజకవర్గ ఇంచార్జ్ గౌని ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాధ్యమాల ద్వారా మాట్లాడుతూ గత 20 సంవత్సరాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం పేదల జీవితాల్లో సంజీవినిగా (ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ)ను చట్టబద్ధం చేసిందని. ప్రతి గ్రామీణ కుటుంబానికి సంవత్సరానికి 100 రోజుల ఉపాధి హామీ, నిర్ణీత కాలంలో వేతనాలు పేదవారి ఆర్థిక భద్రతకు అవకాశం కల్పించిందన్నారు. వైఎస్ఆర్ పాలనలో ఆంధ్రప్రదేశ్ దేశానికి ఆదర్శంగా నిలిచిందని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం (ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ) పేరును వీజీ రామ్‌జీగా బిల్లులో మార్పులు తీసుకువస్తోందని అన్నారు. ఈ మార్పును గ్రామీణ ప్రజలందరూ ముక్తకంఠంతో ఖండించాలన్నారు. ప్రస్తుత విజీ రాంజీ పేరు మార్పుల చట్టం 100 రోజుల పని హామీకి గ్యారంటీ లేదని, ఉపాధి ఇవ్వడం ప్రభుత్వ ఇష్టాన్ని ఆధారంగా చేసుకుని ఉంటుందని, వేతనాలకు గడువు, నష్టపరిహారం లేకపోవడంతో కార్మికులు అనిశ్చితికి గురవుతారని ఆయన విమర్శించారు. "ఇది గాంధీజీ ఆదర్శాలను అవమానించడమేనని, గ్రామాలలోని పేద రైతులను,కార్మికులను కట్టుబానిసలుగా చేసుకోవడానికి పన్నిన కుట్రాలా ఉందని ఆయన అన్నారు. టీడీపీ, జనసేన, వైసీపీలు మౌనంగా ఉండటం రాజకీయ విలువల పతనానికి నిదర్శనం" అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఈ అన్యాయానికి వ్యతిరేకంగా అడుగడుగునా పోరాటం చేస్తుందని, ప్రజల గొంతుకగా మారి బీజేపీ తలపెట్టే ప్రతి కుట్రను భగ్నం చేస్తామన్నారు.

ఆర్థిక శాఖ మంత్రికి వెల్లువెత్తిన శుభాకాంక్షలు

విశాలాంధ్ర–ఉరవకొండ : నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కి శుభాకాంక్షలు వెలువెత్తాయి. గురువారం ఉదయం నుంచి సాయంత్రం దాకా పట్టణంలోని మంత్రి కార్యాలయం, కౌకుంట్లలోని మంత్రి స్వగృహంలో ప్రజాప్రతినిధులు, పలువురు అధికారులు, నాయకులు, సామాన్య ప్రజలు పెద్ద ఎత్తున మంత్రిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కూడా తనను కలిసిన వారితో ఆప్యాయంగా మాట్లాడుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అన్నింటా శుభాలు జరుగుతాయని ఆశిస్తున్నామన్నారు. ప్రజలకు ఆయుష్షు, ఆరోగ్యాలు ఇవ్వాలని కోరుకున్నారు. మంత్రిని కలిసిన వారిలో ప్రజాప్రతినిధులు, పలువురు అధికారులు, నాయకులు, సామాన్య ప్రజలు ఉన్నారు.

ఇరువు వర్గాల ఘర్షణ, పలువురికి గాయాలు

విశాలాంధ్ర – ఎల్లనూరు :మండల కేంద్రంలో గురువారం ఉదయం జరిగిన ఇరు వర్గాల ఘర్షణలో పలువురికి గాయాలు కావడం జరిగింది. రాళ్లు, కట్టలతో దాడులు చేసుకోవ డంతో గాయాలు పాలైన టీడీపీ కార్యకర్తలను చికిత్స నిమిత్తం తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అనంతరం మెరుగైన చికిత్స కోసం అనంతపురం తరలించారు. గ్రామంలో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో పోలీసులు గట్టి భద్రతా చర్యలు చేపట్టారు. జరిగిన సంఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.

టీడీపీ సీనియర్ నాయకుడు మృతి

విశాలాంధ్ర–బొమ్మనహాళ్: మండల కేంద్రానికి చెందిన చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు పయ్యావుల హనుమంతప్ప అలియాస్ బాస్ (74) గురువారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధప డుతున్న ఆయన పరిస్థితి క్షీణించడంతో స్వగ్రామం లోనే తుదిశ్వాస విడిచారు. ప్రస్తుతం బొమ్మనహాళ్ గ్రామ ఉపసర్పంచ్‌గా కొనసాగుతున్న హనుమంతప్ప స్థానిక రాజకీయాల్లో విశేష అనుభవం కలిగిన నాయకుడుగా గుర్తింపు పొందారు. టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేశారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ గ్రామ అభివృద్ధికి తనవంతు సేవలందించారు. పయ్యావుల హనుమంతప్ప మృతి పార్టీకి, గ్రామానికి తీరని లోటుగా పలువురు నేతలు పేర్కొన్నారు.

పల్లెకు అభినందనలు వెల్లువ

విశాలాంధ్ర – జేఎన్టీయూ ఏ: మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, శ్రీ బాలాజీ విద్యాసంస్థల అధినేత పల్లె వెంకట కృష్ణ కిషోర్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి అనంతపురం పట్టణంలోని వేణుగోపాల్ నగర్‌లో 2026 నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని అనంతపురం, పుట్టపర్తి నియోజకవర్గం ప్రజలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పల్లె నివాసం వద్ద అభినందనలు తెలిపేందుకు రావడంతో జనసంద్రంగా నిలిచింది. పల్లె కుటుంబ సభ్యులకు పుష్పగుచ్ఛం, పండ్లను యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, ఎస్ ఓ శ్రీనివాస్ రెడ్డి, శ్రీ బాలాజీ ఎంబీఏ కళాశాల ప్రిన్సిపల్ డా. సుబ్బారావు, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డా. బండి రమేష్ బాబు, పీవీకేకే పీజీ కళాశాల ప్రిన్సిపల్ డా.ముని కృష్ణారెడ్డి, బీఈడీ కళాశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర్ రెడ్డి,పీవీకేకే డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.రాఘవేంద్ర ప్రసాద్, డీఈడీ కళాశాల ప్రిన్సిపల్ డా.వీర ప్రకాష్, అధ్యాపక బృందం, ప్రభుత్వ అధికారులు, సేవా సంస్థల నేతలు,విద్యార్థులు అభినందనలు తెలిపారు.

ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

విశాలాంధ్ర–యాడికి: యాడికి మండల సీపీఐ కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ, సామాజికవేత్త, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు, ఇండస్ట్రియల్ యజమాని జూటూరు అబ్దుల్ రజాక్ గురువారం యాడికి మండల ప్రజలకు, కార్మికులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ నూతన సంవత్సరం ప్రజల జీవితాల్లో శాంతి, సౌభ్రాతృత్వం, సమాన త్వం పెంపొందించే దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా చేనేత కార్మికులు, రైతులు, శ్రామికులు కార్మికులు నిరుపేద వర్గాల ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా మరింత బలోపేతం కావాలని తెలిపారు. కార్మికుల హక్కుల పరిరక్షణ, యువతకు ఉపాధి అవకాశాల కల్పన, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు.

వైద్య ఆరోగ్యశాఖలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర–అనంతపురం టౌన్: 2026 నూతన సంవత్సర సందర్భంగా జిల్లా వైద్య ,ఆరోగ్య శాఖ కార్యాలయంలో గురువారం ఘనంగా నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. డిఎం అండ్ హెచ్‌వో డాక్టర్ ఈబి.దేవిని జిల్లా కార్యాలయంలో పనిచేస్తున్న ప్రోగ్రాం అధికారులు, సిబ్బంది, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా లెప్రసీ,ఎయిడ్స్ ,టీబి అధికారి డా.జయలక్ష్మి, జిల్లా వ్యాధి నిరోధక టీకాలు అధికారి డా.శశిభూషణ్ రెడ్డి, ఎన్ హెచ్ ఎం ప్రోగ్రాం అధికారి డా.శ్రీనివాస్ రెడ్డి, డా.విష్ణుమూర్తి, డా.గంగాధర్ రెడ్డి,జిల్లా మలేరియా అధికారి ఓబులు, కార్యాలయ పరిపాలన అధికారి గిరిజ మనోహర్రావు, డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర్, డిప్యూటీ డెమో లక్ష్మీనారాయణ, ఎన్.హెచ్.ఎం విభాగ సిబ్బంది కిషోర్,ఫణి, ఎన్జీవో అసోసియేషన్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ మాధవ, ఎల్టి అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శ్రీధర్ బాబు, ఎన్జీవో జిల్లా జనరల్ సెక్రెటరీ చంద్రమోహన్, ఇతర వైద్య అధికారులు, సిబ్బంది జిల్లా వైద్య అధికారిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర–గుమ్మగట్ట: రాయదుర్గం పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో గురువారం విశాలాంధ్ర 2026 నూతన సంవత్సర క్యాలెం డర్‌ను టీడీపీ మండల కన్వీనర్ కాలువ సన్నన్న, సీనియర్ నాయకులు కేపీ దొడ్డి నాగరాజు, విశాలాంధ్ర జర్నలిస్ట్ సతీష్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు విశాలాంధ్ర పత్రిక జాతీయ తెలుగు దినపత్రికగా 74 సంవత్సరాలుగా బడుగు బలహీన వర్గాల పక్షాన నిలుస్తూ, ప్రజలు–ప్రజాప్రతినిధులు–అధికారుల మధ్య వారధిగా పనిచేస్తోందని పేర్కొన్నారు. దినపత్రిక దినదినా అభివృద్ధి చెంది అంచెలంచెలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బి. కుశల్, బేలోడు సంజీవ, పైదొడ్డి రాజు,సిరిగేదొడ్డి చారికి పాలయ్య,దాదా లు పాల్గొన్నారు.

వడ్డెర్లకు సబ్సిడీ రుణాలు మంజూరు చేయండి

విశాలాంధ్ర–తాడిపత్రి: ప్రభుత్వం వడ్డెర్లకు సబ్సిడీ రుణాలు మంజూరు చేసి ఆదుకోవాలని వడ్డెర యువజన సంఘం అధ్యక్షుడు పీట్ల శ్రీరా ములు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం పట్టణంలోని వడ్డెర యువజన సంఘం కార్యాలయంలో వడ్డెర యువజన సంఘం అధ్యక్షుడు పీట్ల శ్రీరాములు తాడిపత్రి ఎమ్మెల్యే జెసి.అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జెసి. ప్రభాకర్ రెడ్డి లకు, వడ్డెర కులస్తులకు, తాడిపత్రి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ తరతరాల నుండి వడ్డే పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం భవన నిర్మాణ పనులు లేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అరోపించారు. ప్రభుత్వం తమపై దయవుంచి సబ్సిడీ రుణాలు మంజూరు చేసి వడ్డెర్లను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. వడ్డెర యువజన సంఘం సెక్రటరీ కేతన్ గంగాధర్, పీట్ల పవన్ సురేష్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ మందుల వెంకట యోగేష్, పీట్ల గోవర్ధన్ రావు, కేతన్ హర్షవర్ధన్, మోహన్, కుమార్, కేతన్ మారుతి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం, డిప్యూటీ సీఎంకు కృతజ్ఞతలు

విశాలాంధ్ర–గుంతకల్లు: శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి పుట్టిల్లు అయిన పెనుగొండ గ్రామాన్ని వాసవి పెనుగొండ గ్రామముగా మార్చి ప్రభుత్వ ఉత్తర్వులు విడుదల చేసిన సందర్భంగా సీఎం, డిప్యూటీ సీఎంకి, మంత్రి నారా లోకేష్‌కి గుంతకల్లు ఆర్యవైశ్యుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం టీడీపీ అనంతపురం జిల్లా డాక్టర్ సెల్ అధ్యక్షులు డాక్టర్ మాట్లాడుతూ ఒకటిన్నర సంవత్సరం పరిపాలనలో ఇప్పటివరకు ఆర్యవైశ్యుల కోరికలైన మా అమ్మ వారి ఆత్మార్పణ దినాన్ని ప్రభుత్వ కార్యక్రమంగా ప్రకటించి, రాష్ట్ర ఆవిర్భావం కొరకు అసువులు బాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు జ్ఞాపకార్థం అమరావతిలో ఆరు ఎకరాల స్థలం కేటాయించి, శ్రీ పొట్టి శ్రీరాములు స్మృతి వనాన్ని ఏర్పాటు చేస్తూ, అందులో వారికి 58 అడుగుల విగ్రహాన్ని చేపిస్తున్న సందర్భంగా ఆర్యవైశ్యులందరూ ఎప్పటికీ వారికి కృతజ్ఞతా పూర్వకంగానే ఉంటారని ప్రభుత్వానికి తోడుగా ఉంటారని అన్నారు. కేంద్రనాథ్, రామస్వామి దేవాలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్, గుణపుటి చంద్రమౌళి, జయంతి రాకేష్, ఎస్ ఎం కె.లక్ష్మనారాయణ, జనసేన నాయకులు నంబూరి రవితేజ, పత్తి సర్వేశ్వర ప్రసాద్, నాగరాజు పాల్గొన్నారు.

రైతుపై ఎలుగుబంట్ల దాడి

పొలానికి నీరు పెట్టి తిరిగి వస్తుండగా రైతుపై దాడి

మూడు ఎలుగుబంట్ల దాడిలో తీవ్రంగా గాయపడిన రైతు నాగరాజు

విశాలాంధ్ర – కళ్యాణదుర్గం : బ్రహ్మసముద్రం మండలం మామడూరు గ్రామంలో గురువారం ఎలుగుబంట్ల దాడి ఘటన తీవ్ర కలకలం రేపింది. పొలానికి నీరు పెట్టి తిరిగి వస్తున్న రైతుపై ఒక్కసారిగా మూడు ఎలుగుబంట్లు దాడి చేయడంతో రైతు తీవ్రంగా గాయపడిన ఘటన గ్రామంలో భయాందోళనలకు కారణమైంది. గ్రామానికి చెందిన రైతు నాగరాజు తెల్లవారుజామున తన వ్యవసాయ పొలానికి వెళ్లి బోరు ద్వారా పంటకు నీరు పెట్టాడు. అనంతరం ఇంటికి తిరిగి వస్తుండగా పొలాల సమీపంలోని అటవీ ప్రాంతం నుంచి అకస్మాత్తుగా వచ్చిన మూడు ఎలుగుబంట్లు అతనిపై దాడికి పాల్పడ్డాయి. ఎలుగుబంట్లు రైతును నేలకూల్చి ముఖం, చేతులు, ఛాతీ భాగాలపై తీవ్రంగా గోకడంతో నాగరాజుకు తీవ్ర రక్తస్రావం జరిగింది. రైతు కేకలు వేయడంతో సమీపంలో ఉన్న రైతులు, గ్రామస్తులు సంఘటనా స్థలానికి చేరుకుని కేకలు వేస్తూ ఎలుగుబంట్లను తరిమికొట్టారు. తీవ్రంగా గాయపడిన నాగరాజును తొలుత సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమంగా ఉండటంతో అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి రిఫర్ చేశారు. ప్రస్తుతం ఆయనకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనతో మామడూరు గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఇటీవల కాలంలో అటవీ ప్రాంతాల సమీప గ్రామాల్లో ఎలుగుబంట్ల సంచారం పెరుగుతుండటంతో రైతులు పొలాలకు వెళ్లాలంటే భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. గ్రామస్తులు అటవీ శాఖ అధికారులు వెంటనే స్పందించి ఎలుగుబంట్ల సంచారాన్ని నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని, అటవీ ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, గ్రామాలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 02, జనవరి 2026

వైద్య శిబిరంను ప్రజలు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల (వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా) ఈనెల 4వ తేదీ ఆదివారం ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉచిత ఐఓఎల్ కంటి వైద్య శిబిరమును నిర్వహిస్తున్నట్లు యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు షీలా నాగేంద్ర, కార్యదర్శి జయరాం, కోశాధికారి వెంకట నాగార్జున తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని స్వాతి క్లినిక్ లో ఉచిత కంటి శిబిరముల యొక్క కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం అధ్యక్షుడు షీలా నాగేంద్ర, కార్యదర్శి జయరాం, క్యాంపు చైర్మన్ కోటేశ్వరరావు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా వందల సంఖ్యలో ఎంతోమందికి కంటి వెలుగును ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరమునకు దాతలుగా కీర్తిశేషులు గూండా నారాయణ స్వామి జ్ఞాపకార్థం భార్య గూండా నాగలక్ష్మి కుమారుడు గూండా నాగరాజు, కోడలు గుండా అరుణ వారి కుటుంబ సభ్యులు (సిద్ది రాజేష్ సిల్క్స్ ధర్మవరం) వ్యవహరిస్తున్నారని తెలిపారు. కంటి పరీక్షలు చేయించుకునేవారు ఆధార్ కార్డు, ఓటర్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్ తో పాటు ఫోన్ నెంబర్ తమ వెంట తప్పనిసరిగా తీసుకొని రావాలని తెలిపారు. ఈ శిబిరంలో ఉచిత వైద్య శికిత్సలు, ఉచిత ఆపరేషన్, ఉచిత వసతి, ఉచితంగా అద్దాలు కూడా పంపిణీ చేయబడును తెలిపారు. కంటి శుక్లములు ఉన్నవారికి ఉచితంగా లెన్స్ అమర్చబడునని తెలిపారు. కావున పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బివి సుబ్బారావు, వీఆర్వో రాధాకృష్ణ, పోలా ప్రభాకర్, చాంద్బాషా, నాగార్జున, సికిందర్, గర్రె రమేష్ బాబు, సత్రశాల మల్లికార్జున, బండి నాగేంద్ర, వై కే శ్రీనివాసులు, కౌన్సిలర్ కేత లోకేష్, ఓవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు దోపిడి కేసులో అంతర్ రాష్ట్ర ముద్దాయి అరెస్ట్

విశాలాంధ్ర - హిందూపురం : హిందూపురం రూరల్ పరిధిలోని తూముకుంట చెక్ పోస్ట్ ఎస్బిఐ బ్యాంకు దోపిడీ కేసులో, అంతర్ రాష్ట్ర ఒకటవ ముద్దాయిన అనిల్ కుమార్ పన్వార్‌ను, రెండవ ముద్దాయిన మహమ్మద్ ఇఫ్రార్ ఖాన్‌ను, అరెస్టు చేశామని, వారి నుండి రూ.5 కోట్ల 50లక్షలు విలువచేసే 5,500 గ్రాముల బంగారు ఆభరణాలు, ఒక హోండా సిటీ కారు మోటార్ సైకిల్ స్వాధీన పరుచుకున్నామని, గురువారం హిందూపురం అఫ్ గ్రేడ్ పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ కేవీ మహేష్, సిఐలుతో కలిసి జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఐపీఎస్ పాత్రికేయులకు గురువారం వివరాలు వెల్లడించారు. మొత్తం వీటి విలువ రూ.5 కోట్ల 54 లక్షలు ఉంటుందన్నారు. అనంతపురం జిల్లా డిఐజి షీమోషీ పిఎస్ ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఐపీఎస్, ఈ కేసుని ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఆయన పర్యవేక్షణలో డీఎస్పీ, కె.వి మహేష్, హిందూపురం రూరల్ అప్గ్రేడ్ సర్కిల్-ఇన్స్పెక్టర్ చంద్ర, అంజినేయులు, చిలమత్తూర్ ఎస్సై మునీర్ ఆధ్వర్యంలో మూడు ప్రత్యేక పోలీస్ టీములుగా శ్రమించి రెండవ ముద్దాయి అయిన మహమ్మద్ ఇష్రార్ ఖాన్‌ను, రాజస్థాన్ రాష్ట్రంలో పిటి వారెంట్ కింద అరెస్ట్ చేసి సరైన సమాచారంతో అతని దగ్గర 3.5 కేజీలు బంగారంను (3.5 కోట్ల విలువ) రాజస్థాన్‌లో స్వాదీనం చేసుకోవడం జరిగిందన్నారు. సుమారు రూ.5 కోట్లు 50 లక్షలు విలువ చేసే 5,500 గ్రాముల బంగారు ఆభరణాలు ,దొంగతనానికి ఉపయోగించిన హోండా సిటి నెంబరు కలిగిన కారును, ఒక సుజుకి మోటార్ సైకిల్ రూ.48 వేలు రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అంతర రాష్ట్ర దొంగలను చాకచక్యంగా పట్టుకొన్న హిందూపురం సబ్ డివిజినల్ పోలీస్ అధికారులను ,ఉమ్మడి అనంతపురం పోలీస్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు. హిందూపురం డీఎస్పీ కేవీ. మహేష్‌ను, హిందూపురం యుపిఎస్. ఇన్స్పెక్టర్ చంద్ర అంజినేయులు, హిందూపురం రూరల్ ఇన్స్పెక్టర్ జనార్దన్, చిలమత్తూరు సబ్ ఇన్స్పెక్టర్ మునీర్ అహ్మద్, హిందూపురం యుపిఎస్. సబ్ ఇన్స్పెక్టర్ ముని ప్రతాప్, హిందూపురం 2 టౌన్ ఇన్స్పెక్టర్ కరీముళ్ళ, హిందూపురం 1టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్, సబ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ ముక్బూల్ క్రైమ్ సిబ్బంది అయిన రవి, శివ ప్రసాద్, సుబ్రహ్మణ్యం, జనార్దన్, షైక్ షావలి, షాకీర్, ఆర్ఎస్ఐ. ప్రదీప్ సింగ్‌ను, క్రైమ్ పార్టీ సేవలను జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఐపీఎస్ అభినందించారు.

నూతన సంవత్సర వేడుకల్లో సీపీఐ జిల్లా కార్యదర్శి

విశాలాంధ్ర-పుట్టపర్తి: నూతన సంవత్సర వేడుకల్లో జిల్లా సీపీఐ కార్యదర్శి వేమయ్య యాదవ్‌కు సీపీఐ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. గురువారం సీపీఐ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా వేమయ్య మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో అందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు, చలపతి నాయుడు, ఈఎస్ వెంకటేష్ పుట్టపర్తి పట్టణ కార్యదర్శి వినోద్, కొత్తచెరువు మండల కార్యదర్శి గాజుల వెంకటేష్ నల్లమాడ మండల కార్యదర్శి వెంకటరమణ బుక్కపట్నం మండల కార్యదర్శి శిక్షావలి, ఒడిసి నాయకులు సుధాకర్ రామచంద్ర ,గంగాధర్, శ్రీనివాసులు,హరి ,నితిన్ తదితరులు పాల్గొన్నారు.

పరిటాల సునీత మరిదికి కన్నీటి వీడ్కోలు

విశాలాంధ్ర - ధర్మవరం : ధర్మవరం రెవెన్యూ డివిజన్ పరిధిలోని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మరిది (చెల్లెలు భర్త) గుంటూరు రామాంజనేయులుకి కన్నీటి వీడ్కోలు పలికారు. ఆత్మకూరు మండలం, పి.సిద్దరాంపురం గ్రామానికి చెందిన గుంటూరు రామాంజనేయులు గత నెల 24వ తేదిన అమెరికాలో గుండెపోటుతో మరణించారు. పరిటాల సునీత చెల్లెలు లక్ష్మీ భర్త అయిన రామాంజనేయులు దంపతులు బెంగళూరులో స్థిరపడ్డారు. వారి పెద్ద కుమారుడు మంజునాథ్ కు ఇటీవల కుమారుడు జన్మించగా గత నెల 13వ తేదీన రామాంజనేయులు దంపతులు అమెరికా వెళ్లారు. కుటుంబ సభ్యులంతా సంతోషంగా గడుపుతున్న సమయంలో రామాంజనేయులు డిసెంబర్ 24వ తేదీ హఠాత్తుగా గుండెపోటుతో మరణించారు. అమెరికా నుంచి రామాంజినేయులు పార్థివదేహం గురువారం తెల్లవారుజామున బెంగళూరులోని కెంపాపురలోని రాయల్ ఎన్ క్లేవ్ లే అవుట్‌లో ఉన్న ఆయన నివాసానికి చేరుకుంది. అక్కడ ఎమ్మెల్యే పరిటాల సునీతతో పాటు ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ నివాళు లర్పించారు. రామాంజనేయులుతో ఉన్న అనుబంధాన్ని వారు గుర్తు చేసుకున్నారు. వీరితో పాటు పరిటాల, ధర్మవరపు, గుంటూరు వారి కుటుంబ సభ్యులతో పాటు బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు తరలివచ్చి ఆయనకు నివాళులర్పించారు. ధర్మవరం నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో టీడీపీ నాయకులు కార్యకర్తలు వెళ్లి నివాళులర్పించారు. అనంతరం మధ్యాహ్నం 12గంటలకు హెబ్బాల్ సమీపంలోని ఎస్టీమ్ మాల్ ప్రక్కన ఉన్న హిందూ స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

బహుమతులకు కాదు, సేవకే పట్టం

విశాలాంధ్ర-పుట్టపర్తి: 2026 నూతన సంవత్సర వేడుకలను సేవా భావంతో ప్రారంభించాలన్న జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ పిలుపుకు అనూహ్యమైన, హృదయపూర్వక స్పందన లభించింది. గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చిన అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంస్థల ప్రతినిధులు, ప్రముఖులు సంప్రదాయానికి భిన్నంగా సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. డిసెంబర్ 30న జిల్లా కలెక్టర్ ఇచ్చిన పిలుపు మేరకు ఈసారి పూలదండలు, పూల బొకేలు, కేకులు, శాలువాలకంటే సమాజానికి నిజంగా ఉపయోగపడే సేవలకే ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఈ పిలుపును గౌరవించిన వారు నూతన సంవత్సర శుభాకాంక్షలతో పాటు జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులకు ఉన్నత ఉద్యోగ పోటీ పరీక్షలకు ఉపయుక్తమైన పుస్తకాలు, అవసరంలో ఉన్నవారికి బెడ్‌షీట్లు, పోషకాహార కిట్లు అందజేయడంతో పాటు నగదు, వస్తువుల రూపంలో స్వఛ్ఛందంగా ఆర్థిక సహాయాన్ని అందించారు. 1.టీబీ పేషంట్స్ (మెడికల్ కిట్స్) :- రూ.1,26,500, 2.కాంపిటీటివ్ బుక్స్ - రూ.86,533, 3.బ్లాంకెట్స్ రూ.49,600, 4.మొత్తం విలువ రూ.2,62,633 కాంపిటీటివ్ బుక్స్ కొరకు ఇచ్చిన డొనేషన్స్ వలన 26 కళాశాల వసతి గృహలలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు, అలాగే కళాశాల వసతి గృహలలోని 1868 విద్యార్థిని విద్యార్థులకు తొలిసారి బేడీషీట్ కార్పెట్స్ ఇవ్వడం జరుగుతుంది.నూతన సంవత్సరాన్ని సేవతో ప్రారంభిద్దామని ఇచ్చిన తన పిలుపుకు సహృదయతతో స్పందించిన ప్రతి ఒక్కరికీ జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర-కదిరి: నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకొని సీపీఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకలల్లో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.వేమయ్య యాదవ్ పాల్గొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పంచి పెట్టారు.జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి లియాకత్ అలీ, ఏఐటీయూసీ నాయకులు మధు నాయక్, అదెప్ప పాల్గొన్నారు.

చెర్లోపల్లిలో విషాదం

విశాలాంధ్ర-పుట్టపర్తి: పుట్టపర్తి మండలం చెర్లోపల్లిలో విషాదం చోటు చేసుకుంది. బుధవారం అర్థరాత్రి సమయంలో నూతన సంవత్సర వేడుకలలో భాగంగా సంబరాలు చేసుకుంటున్న యువకుడు తరుణ్ తన ఇంటిపై సెల్ఫీలు తీసుకునే క్రమంలో కాలుజారి కింద పడ్డాడు. తలకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు హుటాహుటిన యువకున్నీ పుట్టపర్తి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న యువకుడి పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. చెర్లోపల్లి గ్రామానికి చెందిన రాజాకు ఇద్దరు కుమారులు కాగా వ్యవసాయ పనులు చేసుకుంటూనే ఇద్దరినీ చదివిస్తున్నాడు. కొడుకులు చేతికి వచ్చారన్న క్రమంలో తరుణ్ మృతి చెందడంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెనుగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

పాప సంరక్షణకు విరాళం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని లక్ష్మీ చెన్నకేశవ పురంలో ఒక పూరి గుడిసెలో బేల్దారి కూలీగా వృద్ధి జీవనం చేసే ఆనంద్ భార్య ఆడ శిశువుకు జన్మనిచ్చి ప్రసవ సమయంలో మృతి చెందింది. విషయం తెలుసుకున్న మానవతా స్వఛ్ఛంద సేవా సంస్థ వారు ఆ పసికందుకు తల్లిపాలు లేనందున లాక్టోజన్ పాల పౌడర్‌ను, దీంతోపాటు పాప సంరక్షణకు విరాళాలు సేకరించి ఆ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ తల్లం నారాయణమూర్తి, అధ్యక్షులు జగ్గా వేణుగోపాల్, ఉపాధ్యక్షుడు మంజునాథ్ మాట్లాడుతూ మానవతా స్వఛ్ఛేద సేవా సంస్థ వారు వివిధ రూపాలలో ఆర్థిక సహాయమును తోపాటు చేదోడు, ఓదాడుగా ఉంటున్నారని తెలిపారు. నేటి దాతగా తొండమాల ప్రభాకర్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఆర్థిక సహాయాన్ని అందించడం పట్ల సంస్థ కృతజ్ఞతలను తెలియజేసింది. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి రామకృష్ణ, ఆశ కార్యకర్తలు రజియా, సుల్తాన్, అరుణ పాల్గొన్నారు.

వినికిడి పరికరాలు పంపిణీ

విశాలాంధ్ర-తలుపుల: మండల పరిధిలో వివిధ ప్రాంతాలలో చెవులు వినపడక బాధపడుతున్న పేద ప్రజలకు రూలర్ డెవలప్మెంట్ ఫ్రెండ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వినికిడి పరికరాలు అందించారు. ఫ్రెండ్స్ ట్రస్ట్ చైర్ పర్సన్ మన్సూరా మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపు తూ, సమాజంలో చాలామందికి చెవులు వినపడగా ఇంట్లో వారితోనూ ,బయట వారితో ప్రతిరోజు ఇబ్బంది పడుతున్నారని గ్రహించి రెండవ దశనందు 60 మందికి ఉచితంగా వినికిడి పరికరాలు పంపిణీ చేశా మని తెలిపారు. ఒక్కొక్క మిషిన్ రూ.20వేలు అని మొత్తం పరికరాలకు రూ.10 లక్షల ఖర్చయిందని తెలిపారు. భవిష్యత్తులో చెవి సమస్యలు ఉన్నవారికి పరికరాలు తెచ్చిస్తామని తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా మండలంలో ఉన్న పత్రికా విలేకరులకు ఫ్రెండ్స్ ట్రస్ట్ ద్వారా గోడ గడియారాలు కూడా అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హోమియోపతి డాక్టర్ లక్ష్మీనరసయ్య, డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షుడు అంజన బాబు ట్రస్టు సభ్యులు బావాజీ, కళ్యాణ్, వెంకీ, శ్రీహరి, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ 2026 డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-ధర్మవరం: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ శ్రీ సత్య సాయి జిల్లా శాఖ వారి ఆధ్వర్యంలో న 2026 నూతన సంవత్సర డైరీ, వాల్ క్యాలెండర్ , స్టిక్కర్ క్యాలెండర్లు ను స్థానిక ఎమ్మార్సీ భవన్లో జిల్లా విద్యాశాఖ అధికారి బి. కిష్టప్ప ఓ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేశారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రా రెడ్డి, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ నాయక్, జిల్లా కార్యదర్శి పి.అమర్ నారాయణరెడ్డి ధర్మవరం మండల విద్యాశాఖ అధికారులు రాజేశ్వరి, గోపాల్ నాయక్ కొత్తచెరువు మండల విద్యాశాఖ అధికారి జయచంద్ర రాష్ట్ర కౌన్సిలర్ మేరీ వర కుమారి ధర్మవరం డివిజన్ యుటిఎఫ్ నాయకులతో కలసి సంయుక్తంగా ఆవిష్కరణ గావించారు.

మహిళా క్రికెటర్ దీపికకు ఘన సత్కారం

విశాలాంధ్ర-పరిగి: మండల పరిధిలోని కోడిగెనహళ్లి నందు ఏర్పాటు అయినటువంటి స్వతంత్ర సమరయోధుల నడియాడిన భూమి మీద ఏర్పాటు చేసినటువంటి సేవా మందిరం కుటీరమనందు ఎంతోమంది విద్యావంతులను చేసిన ఘనత సేవా మందిరం ఉంది ఈ సేవ మందిరానికి అధిపతులుగా కేటీ శ్రీధర్ నిర్వహిస్తుండగా కేటీ శ్రీధర్ దంపతులు గురువారం నూతన సంవత్సర శుభాకాంక్షలు పురస్కరించుకొని అందుల క్రికెట్ టీం కెప్టెన్ దీపికాను వారు ఘనంగా సన్మానించారు. ప్రపంచవ్యాప్తంగా దేశంలోనే అంధుల క్రికెట్ టీంకు ప్రాతనిత్యం వహించి విజయపథం నడిపించినటువంటి దీపికాకు సన్మానం చేయడం చాలా సంతోషంగా ఉందని ఇటువంటి ఆణిముత్యాలు మన ప్రాంతంలో ఉండడం మనకు ఎంతో గర్వకారణమని శ్రీధర్ , సరిత తెలిపారు.

చిగిచెర్ల గ్రామంలో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర-ధర్మవరం: మండల పరిధిలోని చెవిచెర్ల గ్రామంలో పొలం పిలుస్తోంది అనే కార్యక్రమాన్ని వ్యవసాయ సహాయ సంచాలకులు లక్ష్మానాయక్, మండల వ్యవసాయ అధికారి ముస్తఫా నిర్వహించారు. రైతు నరేష్ రెడ్డి సాగు చేసిన వేరుశనగ పంట పొలాన్ని అధికారులు సందర్శించారు. అనంతరం పంటను గూర్చి మాట్లాడుతూ పంట పూత దశలో ఉన్నది కావున ఎకరాకు నాలుగు బస్తాలు చొప్పున జిప్సం వేసుకోవాల్సిందిగా సూచించడం జరిగిందన్నారు. గింజ నాణ్యత , నూనె శాతం వృద్ధికి తోడ్పడుతుంది అన్నారు. మచ్చ తెగులు నివారణకు కార్బెండజం మ్యాన్కోజెబ్ (సాఫ్) లీటరూ నీటికి రెండు గ్రాములు చొప్పున కలుపుకొని పిచికారి చేయాలని రైతులకు సూచించారు. వేరుశనగ పంటలో అధిక దిగుబడి కోసం యాజమాన్య పద్ధతులు సూచించడం జరిగిందన్నారు. రైతు సేవ కేంద్రం నందు యూరియా అందుబాటులో ఉన్నదని పంట సాగు చేసిన రైతులు అవసరమైన మేర వినియోగించుకోవాల్సిందిగా వారు తెలిపారు. అధిక యూరియా వాడటం వల్ల జరిగే నష్టాలను రైతులకు వివరించామని తెలిపారు. రబి సీజన్ సంబంధించిన పంట నమోదు వేగవంతం చేయవలసిందిగా గ్రామ ఉద్యాన సహాయకురాలు శిరీష ఎం.పీ. ఈ.ఓ మీనా లను ఆదేశించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు 8 రాఘవరెడ్డి పార్థ రెడ్డి ,రైతులు పాల్గొన్నారు.

ప్రజా సేవే లక్ష్యంగా సేవలు అందిస్తా ..

విశాలాంధ్ర-కదిరి: ఎమ్మెల్యే కంది కుంట జన్మదిన సందర్భంగా పార్టీ నాయకులు, ప్రజల నుండి అభినందనలు వెల్లువేత్తాయి. గురువారం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ జన్మదిన సందర్భంగా ఆర్ అండ్ బి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తాలూకా నలుమూలల నుండి పెద్ద ఎత్తున అభిమానులు, కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుండి అధికారంలో ఉన్న లేకున్నా ప్రజాసేవే లక్ష్యంగా సేవలు అందిస్తున్నానని తెలిపారు. నియోజకవర్గ ప్రజల దీవెనలే తనకు శ్రీరామరక్ష అని తెలిపారు. ఊపిరి ఉన్నంత వరకు నియోజకవర్గ కోసం పాటుపడుతానని నియోజకవర్గ ప్రజలకు భరోసా ఇచ్చారు. నియోజకవర్గంలో ఎవరికీ ఎటువంటి ఆపద వచ్చిన తనను నిర్భయంగా కలిసి సమస్యను తన దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ఎమ్మెల్యే జన్మదిన పురస్కరించుకొని అన్ని శాఖల అధికారులు కూటమి నాయకులు బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

మహిళలకు చీరల పంపిణీ

విశాలాంధ్ర- పెనుకొండ : పెనుకొండ పరిధిలోని త్రిపుర రిసార్ట్‌లో గోపినాథ్ భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెనుకొండ నియోజకవర్గం పరిధిలోని రొద్దం, పెనుకొండ, మడకశిర, సోమందేపల్లి,పరిగి మండలాల నుంచి విచ్చేసిన మహిళకు100 మందికి చీరల పంపిణి చేసి, కేక్ కటింగ్‌తో పాటుగా భోజనాలు ఏర్పాటు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఎస్సీ సంఘం నాయకులు, ఎస్ఐఎఫ్ ఉద్యోగులు మరియు ఇతర ఎస్సీ సంఘాల నాయకులకు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఇరిగేషన్ అధికారులతో సమీక్ష

విశాలాంధ్ర- పెనుకొండ : పెనుకొండ లోని క్యాంపు కార్యాలయంలో మంత్రి సవిత ఇరిగేషన్ ఎస్ ఈ స్వరూప్, ఇంజనీర్లు మురళి, శ్రీనివాస్ తదితరులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గంలో మిగిలిన చెరువులు, తక్షణమే నీరు నింపేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా పరిగి చెరువు అంశంపై చర్చించారు. కొగిర,చాలకురు పెనుకొండ చెరువులకు ఫీడర్ చానల్ ఏర్పాటు ,గుడిపల్లి రిజర్వాయర్ నిర్మాణం గురించి చర్చించారు. రాబోయే వేసవిలో తాగునీరు, సాగునీటి కొరత లేకుండా ఉండేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖకు చెందిన ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నీటి వృధాని అరికట్టండి : సీపీఐ

విశాలాంధ్ర - హిందూపురం : హిందూపురం రూరల్ పరిధిలోని కిరికెర పంచాయితీ మిట్టమీదపల్లి గ్రామం వద్ద హంద్రీనీవా నీరు కిరికేర చెరువు నుండి సుగురు చెరువుకు వెళ్లే కాలువ లేకపోవడంతో, ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి తీసుకొచ్చిన హంద్రీనీవా నీరు వృధా అవుతున్నదని సీపీఐ హిందూపురం కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ తెలిపారు. గురువారం సీపీఐ నాయకులు నీటి వృధా అవుతున్న మిట్టమీదపల్లి గ్రామంలో వెళ్లి నీటి వృధా అవుతున్న ప్రదేశం సందర్శించారు. ప్రభుత్వ ఇరిగేషన్ అధికారులు వెంటనే ఈనీరు వృధా కాకుండా కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చలపతి, సిపిఐ కార్యవర్గ సభ్యులు డి. బాబు, లింగప్ప, గౌస్, వెంకటరాముడు, నరసింహులు, అర్జున్, అల్లాబాకాష్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర - పెనుకొండ: పట్టణంలోని మడకశిర రోడ్డు నందు గల పార్లమెంట్ సభ్యుల కార్యాలయంలో గురువారం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన 6,50,743. రూపాయలను 13 మందికి చెక్కులను హిందూపురం పార్లమెంటు సభ్యులు బికె పార్థసారథి అందజేశారు. నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు ఎంపీకి అనేకమంది అధికారులు అనధికారులు తెలిపారు.

వీధి కుక్కల దాడిలో ముగ్గురికి గాయాలు

విశాలాంధ్ర-గుడిబండ : మండలంలోని కొంకల్లు గ్రామంలో వీధి కుక్కల దాడిలో ముగ్గురు వ్యక్తులకు గాయాల పాలయ్యారు. గ్రామంలో కుక్కల విహారం అధికమవుతుందిని కుక్కల దాడిలో గాయాలు అయినా నాగరాజు మంజునాథ్ హనుమంతరాయప్పలు పేర్కొన్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామాలలో విచ్చలవిడిగా వీధి కుక్కల సంఖ్య పెరిగిపోయిందని సంబంధిత అధికారులు వెంటనే వీధి కుక్కల సంఖ్య అరికట్టాలని ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. వీధి కుక్క దాడిలో గాయమైన వ్యక్తులు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్నారు.

ఘనంగా అయ్యప్ప రథోత్సవం

విశాలాంధ్ర - అగళి : మండల కేంద్రమైన అగళిలో గురువారం అయ్యప్ప స్వామి రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భాగా అయ్యప్ప స్వామి భక్తులు అయ్యప్ప స్వామి ప్రతిమను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనంలో ఉంచి ఉదయం 4 గంటలకి పురవీధుల్లో ఊరేగించారు.అనంతరం సాయంత్రం అయ్యప్ప స్వామిని రథంపై కూర్చోబెట్టి పురవీధుల గుండా ఊరేగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎక్కువ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

తిమ్మమ్మ మర్రిమానును సందర్శించిన పర్యాటకులు

విశాలాంధ్ర - నంబులపూలకుంట: మండల పరిధిలోని ప్రపంచ ప్రసిద్ధిగాంచిన, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం పొందిన తిమ్మమ్మ మర్రిమానును నూతన సంవత్సర సందర్భంగా అధిక సంఖ్యలో పర్యాటకులు సందర్శించారు. ఈ సందర్భంగా తిమ్మమాంబ అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. పర్యాటకులకు గైడ్ మనోహర్ తిమ్మమాంబ అమ్మవారి చరిత్రతో పాటు తిమ్మమ్మ మర్రిమాను విశిష్టతను వివరించారు. దుకాణ సముదాయాలు పర్యాటకులతో కిక్కిరిసాయి. చిల్డ్రన్స్ పార్క్‌లో పిల్లలు ఆహ్లాదంగా గడిపారు. ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసి ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని పర్యాటకులు ప్రభుత్వాన్ని కోరారు.

దాతలకు ఘన సత్కారం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని తొగట వీధిలో గల శ్రీ శాంత కళా చౌడేశ్వరి దేవి ఆలయంలో గత కొన్ని సంవత్సరాలుగా దాతల సహకారంతో వృద్ధులకు, అనాధలకు, ఒంటరి మహిళలకు నెలకు 200రూపాయలు చొప్పున పింఛను పంపిణీ చేస్తున్నామని క్యాంపు చైర్మన్ దాసరి వెంకటేశులు (చిట్టి) తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆలయంలో 150 మందికి 200 రూపాయలు చొప్పున పెన్షన్ను పంపిణీ చేశారు. ఇంతవరకు దాతల సహకారంతో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఐదు మంది దాతలను ఘనంగా పింఛన్దారుల నడుమ ఘనంగా సత్కరించారు. చిట్టి మాట్లాడుతూ మేము ఇచ్చే పెన్షన్ అతి తక్కువ డబ్బు అయినా, ఏదో ఒకదానికి వాడుకునే అవకాశం నేటి కాలంలో ఉందన్న ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఆలయం కమిటీ ఆధ్వర్యంలో కూడా ప్రతినెలా ఉచిత వైద్య శిబిరాలతో పాటు ఉచితంగా మందులను కూడా పంపిణీ చేస్తున్నట్లు వారి తెలిపారు. దాతలు మాట్లాడుతూ ఆలయ కమిటీ వారు చేస్తున్న ఈ సేవా కార్యక్రమాలు ఎందరికో స్ఫూర్తిని ఇస్తాయని తెలుపుతూ, మమ్ములను ఈ విధంగా అమ్మవారి సన్నిధిలో సన్మానించుట అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసరి మంజునాథ్, చందా ప్రసాద్, బండారు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వెంకట్ రెడ్డిని పరామర్శించిన పూల శ్రీనివాస్ రెడ్డి

విశాలాంధ్ర - నల్లచెరువు: నల్లచెరువు మండలంలోని తవళం మరి పంచాయతీ పరిధిలోని కడపలవాండ్లపల్లి గ్రామానికి చెందిన వెంకట్ రెడ్డి అనంతపురంలోని ఆసుపత్రిలో శస్త్రచికిత్స చేయించుకున్న విషయం తెలుసుకున్న వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాస్ రెడ్డి ఆయనను గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల సేవలో కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర-కదిరి: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట నెరవేర్చారని ఎమ్మెల్యే కంది కుంట వెంకట ప్రసాద్ తెలిపారు. పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా తలుపుల మండలం పెద్దన్న వారి పల్లి గ్రామంలో ఇచ్చిన హామీ మేరకు రెండు కుటుంబాలకు ఆర్థిక సహాయ చెక్కులను లబ్దిదారులకు ఆర్ అండ్ బి కార్యాలయంలో కందికుంట వెంకటప్రసాద్ చేతుల మీదుగా ఒకరికి మూడు లక్షల రూపాయలు, ఒకరికి రెండు లక్షల రూపాయలు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వివిఎస్ శర్మ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 02, జనవరి 2026

కిక్కిరిసిన జనసేన కార్యాలయం

విశాలాంధ్ర-ధర్మవరం: 2026 నూతన సంవత్సరం సందర్భంగా పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయం అభిమానులు నాయకులు శ్రేయోభిలాషులు పార్టీ కార్యకర్తలులతో శుభాకాంక్షలు తెలియజేయడానికి పార్టీ కార్యాలయం కిక్కిరిసిపోయింది. వేలాదిగా తరలివచ్చి చిలకం మధుసూదన్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జనసేన పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డికి నియోజకవర్గాల ఇన్‌చార్జులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, జిల్లా కమిటీ సభ్యులు, మండల అధ్యక్షులు, కార్యనిర్వాహణ కమిటీ సభ్యులు, నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు వేలాదిగా శుభాకాంక్షలు తెలియజేయడానికి తరలివచ్చారు. పలువురు నాయకులు గజమాలతో సత్కరించి, కేక్ కట్ చేయించి, మిఠాయిలు పంచుతూ చిలకం మధుసూదన్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి కుటుంబాల్లో సుఖసంతోషాలు, ఆరోగ్యం, అభివృద్ధితో విరజిల్లాలని చిలకం మధుసూదన్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన బీజేపీ తెలుగుదేశం పార్టీల కూటమి నాయకులు, కార్యకర్తలు వేలాది సంఖ్యలో పాల్గొన్నారు.

అన్నదానమే దైవ సేవతో సమానం

విశాలాంధ్ర-ధర్మవరం: అన్నదానమే దైవ సేవతో సమానమని రజని, రక్త బంధం ట్రస్ట్ అధ్యక్షుడు కన్నా వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వ ఆసుపత్రిలో నూరు మందికి దాతల సహకారంతో అల్పాహారమును పంపిణీ చేశారు. దాతగా విష్ణు ప్రియ, సుప్రీత పేరు మీద వారి తల్లిదండ్రులు రాఘవేంద్ర, అమల వ్యవహరించడం జరిగిందని, అనంతరం వారికి ట్రస్టు తరుపున కృతజ్ఞతలను తెలియజేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ తీపేంద్రనాయక్ మాట్లాడుతూ రజిని ట్రస్ట్ రక్త బంధం ట్రస్ట్ రక్త దానములోనూ, వివిధ సేవా కార్యక్రమాలలోనూ ముందంజలో ఉండడం గర్వించదగ్గ విషయమని తెలుపుతూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాజ సేవకుడు, కౌన్సిలర్ కేత లోకేష్, చంద్రశేఖర్ రెడ్డి, ఉదయ్ కుమార్, హరికృష్ణ, దాతల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు కునూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడానికి ధర్మవరం నియోజకవర్గం నలుమూలల నుంచి ప్రజలు, బీజేపీ పార్టీ నాయకులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు, పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వచ్చిన వారు హరీష్ బాబు కుపుష్పగుచ్ఛాలతో, శాలువాలతో ఘనంగా సత్కరించి, పుస్తకాలు, పెన్నులు, పూల మొక్కలు, ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యాలయం అంతా పండుగ వాతావరణాన్ని తలపిస్తూ ఉత్సాహంగా మారింది. నాయకులు, కార్యకర్తలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుతూ, కొత్త సంవత్సరాన్ని ఆశావహంగా స్వాగతించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలు, కొత్త అవకాశాలను తీసుకురావాలి అని తెలిపారు. ధర్మవరం నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదాలతో, పార్టీ శ్రేణుల సహకారంతో నియోజకవర్గ అభివృద్ధి కోసం మరింత కట్టుబాటుతో పని చేస్తాం అని, ప్రజలకు మరింత చేరువగా ఉండే విధంగా సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తాం అని తెలిపారు.అలాగే ధర్మవరం నియోజకవర్గ ప్రజలందరికీ, బీజేపీ పార్టీ నాయకులకు, ఎన్డీఏ కూటమి నాయకులకు, కార్యకర్తలందరికీ నూతన సంవత్సర ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి, ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు, మహిళలు, నియోజకవర్గ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పట్టణంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని పలు చర్చిలలో నూతన సంవత్సరం 2026 వేడుకలు క్రైస్తవులు తమ తమ చర్చిలలో ఘనంగా పాస్టర్ ఆధ్వర్యంలో జరుపుకున్నారు. అనంతరం ఏసుప్రభువు బోధనలను తెలియచెప్పుతూ ప్రత్యేక ప్రార్థనలు కూడా నిర్వహించారు. ఇందులో భాగంగా పోతుకుంట రోడ్డు దుర్గా నగర్‌లోని ఎల్ఈఎఫ్ చర్చ్‌లో ఈ వేడుకలు క్రైస్తవుల నడుమ అత్యంత వైభవంగా పాస్టర్ మేషక్ ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నూతన సంవత్సరం యొక్క ప్రాధాన్యత గుర్చి వారు వివరించారు. అనంతరం ఒకరినొకరు హ్యాపీ న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అధిక సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకల్లో వెన్నపూస వెంకటరామిరెడ్డి

విశాలాంధ్ర-యాడికి: మండలంలోని భోగాల కట్ట గ్రామంలో నూతన సంవత్సర వేడుకలను రాష్ట్ర వైఎస్ఆర్సీపీ జాయింట్ సెక్రటరీ వెన్నపూస వెంకటరామిరెడ్డి నివాసంలో గురువారం ఆయన అభిమానులు కార్యకర్తలు నాయకుల మధ్య ఆయన చేతుల మీదుగా కేక్ కట్ చేయించి, పూల హారాలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. వైసిపి మండల కన్వీనర్ సంజీవరాయుడుకు ఘన సన్మానం మండలంలోని రాయలచెరువులో వైసిపి మండల కన్వీనర్ ఎం.సంజీవరాయుడు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు ఆయన చేతుల మీదుగా కేక్ కట్ చేయించి ఆయనకు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జయరామిరెడ్డి మల్లికార్జున జగదీష్ వాసుదేవ రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలం హీరేహాల్‌లో నూతన సంవత్సర వేడుకలను టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ కన్వీనర్ మా కాశి వెంకటేష్. బోయ నాగ, వడ్డే మారెన్న మాకాని బసవరాజ్. రామకృష్ణ, లింగమన హల్లి. కుమారి. వన్నూరప్ప వడ్డే భాస్కర తదితర నాయకులు పాల్గొన్నారు.

యుటీఎఫ్ డైరీని ఆవిష్కరించిన మంత్రి

విశాలాంధ్ర-ఉరవకొండ : యుటిఎఫ్ డైరీ మరియు క్యాలెండర్ ను గురువారం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఉరవకొండ మండలం మంత్రి స్వగృహం కౌకుంట్లలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు రామప్ప చౌదరి, జిల్లా కార్యదర్శి సంజీవ, శేఖర్, జిల్లా ఆడిట్ మెంబర్ బండయ్య, ప్రసన్నకుమార్, రఘు లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు ఉమాపతి, శ్రీనివాస గుప్తా, శివ రాజశేఖర్, ఇస్లాం భాష, ఎర్రి స్వామి చంద్రమోహన్, దాదావాలి, రామచంద్ర శ్రీనివాసులు, మల్లికార్జున, పోతప్ప ఇర్షాద్ తదితరులు పాల్గొన్నారు.

అధినాయకులకు శుభాకాంక్షల వెల్లువ

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: 2026 నూతన సంవత్సర వేడుకలు కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన అధినాయకులకు మండల, గ్రామ స్థాయి కార్యకర్తలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ సంబరాలు జరిపారు. అలాగే ప్రభుత్వ అధికారులకు కిందిస్థాయి సిబ్బంది శుభాకాంక్షలు తెలిపి ఆనందోత్సాహాలతో వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని, కళ్యాణదుర్గం నియోజకవర్గ రైతాంగం, వ్యాపారులు ప్రశాంతతతో, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించినట్లు వీడియో సందేశం ద్వారా తెలిపారు. మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హనుమంతరాయ చౌదరికి పార్టీ కార్యకర్తలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనంగా సన్మానించారు. ఆయన ఆయురారోగ్యాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. వైసీపీ సమన్వయకర్త, మాజీ ఎంపీ తలారి రంగయ్యకు ఆ పార్టీ మండల కన్వీనర్లు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పార్టీ సీనియర్ నాయకుడు మహేశ్వర్ నాయుడుకు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మల్లికార్జున రామ్మోహన్ చౌదరి, మండల కన్వీనర్లకు కార్యకర్తలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. అదేవిధంగా కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు, ఆర్డీవో వసంత బాబులకు తహసీల్దార్లు, ఎంపీడీవోలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

గోనబావి బాలికల ఆశ్రమానికి 12.27 కోట్లు మంజూరు

విశాలాంధ్ర - రాయదుర్గం: గుమ్మగట్ట మండలం గోనబావి బాలికల ఆశ్రమ పాఠశాల అభివృద్ధికి రూ.12.27 కోట్ల నిధులు మంజూరు చేయించడంలో కీలకపాత్ర పోషించిన ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులకి కృతజ్ఞతలు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌని ప్రతాపరెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 జూన్ 4న రెండవసారి ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచి గడిచిన 575 రోజుల పాలనలో నియోజకవర్గానికి లభించిన అత్యంత కీలకమైన అభివృద్ధి ఇదేనని ఆయన పేర్కొన్నారు. గోనబావి బాలికల ఆశ్రమ పాఠశాలకు అవసరమైన మొత్తం రూ.24 కోట్లలో సగం మొత్తాన్ని ఇప్పుడే మంజూరు చేయించడమే ఈ నిధుల ప్రాముఖ్యత అని స్పష్టం చేశారు, తాను చేపట్టిన 50 వారాల సెల్ఫీ చాలెంజ్లో భాగంగానే తొలిసారిగా గోనబావి ఆశ్రమ పాఠశాల సమస్యను ప్రజల ముందుకు తీసుకువచ్చానని, దాని ఫలితంగానే ఈ నిధులు విడుదల కావడం సంతోషంగా ఉందన్నారు. అదే సమయంలో రాయదుర్గం పట్టణంలోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణం సంవత్సరాలుగా నిలిచిపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మిగిలిన నిధులు కూడా వెంటనే తీసుకువచ్చి ఆసుపత్రిని పూర్తిస్థాయిలో ప్రారంభించాల్సిన అవసరం ఉందని గౌని ప్రతాప్ రెడ్డి గుర్తు చేశారు. ఇక మల్లాపురం టిడ్కో ఇళ్లు, బైరవతిప్ప ప్రాజెక్టుకు జలాలు, గుంతకల్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, 36సి ప్యాకేజీ కింద మాల్యం బ్రాంచ్ కెనాల్ పూర్తి, కనేకల్ రోడ్ మరియు అనంతపురం రోడ్ రైల్వే బ్రిడ్జిల నిర్మాణాలు వంటి కీలక పనులకు కూడా నిధులు సాధించి వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.50 వారాల సెల్ఫీ చాలెంజ్‌లో ఇచ్చిన ప్రతి హామీని మిగిలిన మూడున్నర సంవత్సరాల్లోనే పూర్తి చేసిచూపించాలనిఎమ్మెల్యేకాలువశ్రీనివాసులు చర్యలు తీసుకోవాలని గౌని ప్రతాప్రెడ్డి పిలుపునిచ్చారు.

సంక్రాంతి సంబరాల నిర్వహణపై సమావేశం

విశాలాంధ్ర-యాడికి: తాడపత్రి ఎమ్మెల్యే జేసీ అష్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ,బిజేపి, జనసేన కూటమి నాయకులు కలసి టీడీపీ కార్యాలయంలో న్యూ ఇయర్ వేడుకలు గురువారం నిర్వహించారు. రాబోయే సంక్రాంతి సందర్భంగా శ్రీ శివ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ ప్రాంగణంలో జరగబోయే సంక్రాంతి సంబరాల్లో భాగంగా నాయకులు కార్యకర్తలు కలిసి చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, టిడిపి మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ, సీనియర్ నాయకులు మాజీ మండల కన్వీనర్ రుద్రమ నాయుడు, జనసేన మండల, కన్వీనర్ కోడి సునీల్ కుమార్ బిజెపి మండల కన్వీనర్, వద్ది రాజశేఖర్ యాడికి టౌన్ ప్రెసిడెంట్ వెలిగండ్ల ఆదినారాయణ, విజన్ విద్యాసంస్థల అధినేత విశ్వనాథ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు తిరం పురం నీలకంఠ , తెలుగు యువత అధ్యక్షుడు చరణ్. పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలి

విశాలాంధ్ర - నల్లచెరువు: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని నల్లచెరువు మండలం వైఎస్ఆర్సీపీ కన్వీనర్ రవికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని వైఎస్ఆర్సీపీ ఇంచార్జ్ మక్బూల్ అహ్మద్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతన సంవత్సర కేక్‌ను కట్ చేసి వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మండల వైస్ కన్వీనర్ రఫీ, మాజీ టెంపుల్ చైర్మన్ ఆనంద్ రెడ్డి, సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి, పోరెడ్డి వెంకట్ రెడ్డి, కోనపల్లి రమణారెడ్డి, మాజీ సర్పంచ్ రమణారెడ్డి, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, ఎస్టీ సెల్ నియోజకవర్గ కన్వీనర్ రమణ నాయక్, జిల్లా పంచాయతీరాజ్ కన్వీనర్ అక్బర్, పూలం మాధవరెడ్డి, ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, సర్పంచ్ యూసుఫ్, మండల బూత్ కమిటీ కన్వీనర్ శ్రీకంఠ రెడ్డి, రైతు విభాగం మండలాధ్యక్షుడు పొలం సూర్యశేఖర్ రెడ్డి, మాజీ డైరెక్టర్ ఆదిమూర్తి, బాబా ఖాన్, నజీర్ మహమ్మద్, రఫీ, యూత్ కన్వీనర్ మన్సూర్ భాష, నల్లచెరువు గ్రామ కన్వీనర్ జేసీబీ సూర్యశేఖర్ రెడ్డి, వైఎస్ఆర్సీపీ కార్యదర్శులు లక్ష్మీపతి, సలీం, నారాయణ, కృష్ణమూర్తి, కమ్మల వేమనారాయణ, చంద్రశేఖర్ రెడ్డి, యర్రగుంటపల్లి మణి, బషీర్, బోనాల ఖాదరవల్లి, ఎర్రగుడి ప్రభాకర్, బర్ర నరసింహారెడ్డి, బాలకృష్ణ నాయక్, రామానుజన్ నాయక్, తిరుపాల్ నాయక్, భాస్కర్ నాయక్, మహేందర్ నాయక్, కృష్ణా నాయక్, వినోద్ నాయక్, బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జడ్పీటీసీ అనంతరాజు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - అగళి : నియోజకవర్గ కుంచటిగా వక్కలిగా అధ్యక్షులు రోళ్ల మండలం జడ్పీటీసీ అనంతరాజు జన్మదిన వేడుకలను అగళి మండల నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకొన్నారు. మధూడి గొల్లహట్టి గ్రామ నివాసి శ్రీ బాలకృష్ణ వాటర్ సొల్యూషన్ కంపెనీ (బెంగుళూరు) మేనేజింగ్ డైరెక్టర్ పి.ఆర్ మంజునాథ్ ఆధ్వర్యంలో జడ్పీటీసీ అనంతరాజుకు శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా పి.ఆర్ మంజునాథ్ మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో మడకశిర నియోజకవర్గంలో తిరుగులేని నాయకులుగా ఎదుతున్నారని మరింత ఉన్నతస్థాయికి ఎదగాలని ప్రార్థించారు.ఇలాంటి జన్మదిన వేడుకలు వందేళ్లు జరుపుకోవడానికి ఆ దేవుడు అయనకు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాన్ని కల్పించాలని ప్రార్థించారు. నియోజకవర్గంలో వైసీపీలో తనకంటూ ప్రత్యేకతను చాటుకొంటూ అభిమానాన్ని చూరాగలగుతున్నారని పి.ఆర్ మంజునాథ్ తెలిపారు. ఈకార్యక్రమంలో అగళి మండల కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్ జయ కుమార్ సీనియర్ నాయకులు నాగరాజు తిమ్మరాయప్ప రామాపురం శ్రీనివాస్ ఇరిగేపల్లి గిరీష్ గురు లింగప్ప, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



విశాలాంధ్ర - గాండ్లపెంట: గాండ్లపెంట మండలంలోని నాలుగు రోడ్ల కూడలిలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ జన్మదిన వేడుక లను టీడీపీ మండల కన్వీనర్ గొడ్డు వెలగల ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ గొడ్డు వెలగల ప్రసాద్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు బాణాసంచా పేల్చి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం కేక్‌ను పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ గంగరాజు, మాజీ కన్వీనర్ కొండయ్య, దొనకొండ ఆనంద్, చిన్నోడు, అక్రమ్, సిద్ధారెడ్డి, సనా, ఆసిఫ్, సికిందర్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్సీకి శుభాకాంక్షలు

విశాలాంధ్ర - అగళి : మడకశిర పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఎం ఎస్ రాజుకి టీడీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి మండల టీడీపీ నాయకులు అధికారులు, ప్రజలు గురువారం 2026 నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. పూలమాల లు గజమాలలు, బొకే లు అందించి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ ఉమేష్, మండల పార్టీ కన్వీనర్ తిప్పేస్వామి, సింగల్ విండో అధ్యక్షులు కుమార్ స్వామి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ లు కేంచుయాదవ్, శివరాములు, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు రమేష్, మాజీ ఎంపీపీ బసవరాజు,నరసింహప్ప, తదితరులు పాల్గొన్నారు.

నేడు ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

విశాలాంధ్ర-రొళ్ల: మండల పరిధిలోని అన్ని సచివాలయాలలో శుక్రవారం ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేయనున్నట్లు టిడిపి మండల కన్వీనర్ జి.కె ఈరన్న తెలిపారు. గతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మడకశిర పర్యటనలో జిల్లా టిడిపి అధ్యక్షులు,మడకశిర శాసన సభ్యులు టిటిడి బోర్డు మెంబర్ ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు మడకశిరను రెవెన్యూ డివిజన్‌గా మార్చాలని విన్నవించారు అందుకు ముఖ్యమంత్రి స్పందించి,మడకశిరా రెవిన్యూ డివిజన్‌గా మార్చి ఇటీవల ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్సీ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రెవెన్యూ శాఖ మంత్రి అనగానే సత్య ప్రసాద్ కు మండల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తూ నేడు మండల పరిధిలోని అన్ని సచివాలయాలలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్నట్లు పేర్కొన్నారు.కూటమి నాయకుల కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు,మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పే స్వామికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి,సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి ఏపీఐఐసీ డైరెక్టర్ రామకృష్ణ యువ నాయకులు యోగానంద్,పంచాయతీ అధ్యక్షులు నాగేంద్ర,మారుతీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జడ్పిటిసి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-రొళ్ల: మండల కేంద్రంలోని స్థానిక శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో గురువారం స్థానిక జెడ్పిటిసి సభ్యులు అనంత రాజు జన్మదిన వేడుకలను వైకాపా నాయకుల నడుమ ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వైయస్సార్ సర్కిల్ నందు గజమాలతో సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప మండల కన్వీనర్ నరసింహారెడ్డి,జేసిఎస్ కన్వీనర్ రంగనపల్లి నాగేంద్ర, లాయర్ రంగనాథ్ ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీనివాస్,ఎంపిటిసి ఎర్రగుంటప్ప,రవి ప్రకాష్,నగేష్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన అధికారులు,ప్రజలు

విశాలాంధ్ర- పెనుకొండ : పెనుకొండలోని టీడీపీ కార్యాలయం నందు మంత్రి క్యాంప్ కార్యాలయం నందు గురువారం 2026 నూతన ఆంగ్ల సంవత్సరం ప్రారంభాన్ని పురస్కరించుకొని పెనుకొండలోని క్యాంపు కార్యాల యంలో అధికారులు, టీడీపీ,జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో నూతన సంవత్సర శుభాకాంక్షలను స్వీకరిస్తూ,వారందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ చేసిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రిసవితమ్మ, అందరికీ శుభాకాంక్షలు తెలియజేసిన వారు మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, తెలుగుదేశం పార్టీ సత్య జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమయ్య, ఆర్డీవో ఆనంద్ కుమార్, తాసిల్దార్‌లో ఎంపీడీవోలు, పోలీసులు ఐదు మండలాల నుంచి విచ్చేసిన ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని మంత్రికి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - నంబులపూలకుంట: కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ జన్మదిన వేడుకలను మండల టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలతో పాటు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కార్యకర్తలు ఒకరికొకరు కేక్ తినిపించుకుని ఆనందంగా శుభాకాంక్షలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీరాముల నాయుడు, మాజీ జెడ్పిటిసి కె.పి. అంజనప్ప నాయుడు, పౌల్ రెడ్డి, వాటర్‌షెడ్ చైర్మన్ పాలగిరి భాష, మాజీ సర్పంచులు నరసింహులు, మాజీ ఎంపీటీసీ రామాంజులు, మాజీ ఎంపీపీ హనుమంత్ రెడ్డి, పాలగిరి మౌలాసాబ్, వెంకటరమణారెడ్డి, నాగేంద్ర, గంగులప్ప, ఆజాద్ తదితర సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



విశాలాంధ్ర - నల్లచెరువు: నల్లచెరువు మండల కేంద్రంలోని బస్టాండ్ మూడు రోడ్ల కూడలిలో తెలుగు యువత అధ్యక్షుడు గుత్తా ప్రసాద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ 59వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాణాసంచా పేల్చి, 28 కేజీల భారీ కేక్‌ను కట్ చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి రోగులకు బన్ను పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాబుసాబ్, నాగరాజు (బేకరీ), సతీష్ చౌదరి, కల్లిపల్లి చంద్ర, మహమ్మద్, బావాజీ, గిరినాథ్ రెడ్డి, నరేష్, రాంప్రసాద్, ఇంతియాజ్, కుమార్, గుత్తి చంద్ర, సురేష్, గురు తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకల్లో బాల రమేష్ బాబు

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలో నూతన సంవత్సరం సందర్భంగా యాడికి మండల వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు బాలా రమేష్ బాబు ఆయన నివాసంలో గురువారం వైసిపి యువ నాయకుడు బాల చైతన్య నూతన సంవత్సరం పురస్కరించుకుని బాల రమేష్ బాబు చేతుల మీదుగా కేక్ కట్ చేయించారు. వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు మిత్రులు శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున చేరుకొని బాల రమేష్ బాబుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. భాస్కర్ రెడ్డి,ఎరుకులప్ప,కోడూరు సుబ్బారెడ్డి శివ శంకర్, టైలర్ చాంద్ బాషా వెంకటేష్ కరుణాకర్ నాగేంద్ర పాల్గొన్నారు.

అభిమానులతో కలిసి కేక్ కట్ చేసిన టీడీపీ మండల అధ్యక్షులు దడియాల ఆదినారాయణ

విశాలాంధ్ర-యాడికి: నూతన సంవత్సర వేడుకల్లో యాడికి టిడిపి మండల అధ్యక్షులు దడియాల ఆదినారాయణ ఆయన నివాసం వద్ద టిడిపి కార్యకర్తలు అభిమానులతో గురువారం గడియాల ఆదినారాయణ చేతుల మీదుగా కేక్ కటింగ్ చేయించి పూల హారాలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. మండల ప్రజలకు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులకు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో చంద్రశేఖరెడ్డి హాజీపీరాచంద్ర, దాదాభాష ,రామారావు ,రామాంజి ఉదయ్ కుమార్ రాఘవేంద్ర మునేంద్ర నరేంద్ర సురేంద్ర కృష్ణమూర్తి ,కిట్టు, పాల్గొన్నారు.

సంబరంగా 'నూతన' వేడుకలు



విశాలాంధ్ర-బొమ్మనహాల్: నూతన సంవత్సర వేడుకలను బొమ్మనహాళ్ మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. బుధవారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో యువకులు చిన్నారులు పెద్ద ఎత్తున కేకులు కట్ చేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. యువతీ యువకులు స్నేహితులు అభిమానులు ఒకరికొకరు న్యూ ఇయర్ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. గురువారం నేమకల్లు ఆంజనేయస్వామి, రుక్మిణి పాండురంగ స్వామి ఆలయాల్లో ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ ఏడాది అంతా శుభం అందేలా చూడాలని దేవుని ప్రార్థించారు. బొమ్మనహాళ్ తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మునివేలు ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, ఆ తరువాత కేక్ ను కట్ చేశారు. కార్యాలయ ఆవరణంలో చెట్లు నాటారు. రెవిన్యూ ఇన్స్పెక్టర్ బాలకిషన్, మండల సర్వేయర్ రవితేజ, వీఆర్వోలు నరసింహమూర్తి, సుజాత, యుగంధర్, రామన్న, శృతి, కిరణ్, సుధాకర్ నాయుడు, నాగరాజు రావు, తదితరులు పాల్గొన్నారు.

రాఘవేంద్రుని మఠంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గం పట్టణంలోని శ్రీ గురు రాఘవేంద్ర స్వామి మఠంలో గురువారం అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మఠం ఆవరణలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఇటీవల నూతనంగా నిర్మించిన దేవాలయంలో శ్రీ గురు రాఘవేంద్ర స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం నుంచే స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక అలంకరణలు, మహా మంగళహారతి నిర్వహించారు. అనంతరం వేదపారాయణలు, భజనలు, ఆరాధనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. నూతన సంవత్సరంలో అందరూ ఆయురారోగ్యాలు, శాంతి, సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు భక్తులు తెలిపారు. ప్రత్యేక పూజల అనంతరం మఠం నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులతో పాటు పరిసర గ్రామాల నుంచి వచ్చిన భక్తులు కూడా పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. మఠం కమిటీ సభ్యులు ఏర్పాట్లను చక్కగా నిర్వహించారు.

ఘనంగా నూతన సంవత్సర వేడులు

విశాలాంధ్ర-యాడికి : నూతన సంవత్సరం సందర్భంగా వైసీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు బొంబాయి రమేష్ నాయుడు స్వగృహంలో యాడికి పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య నూతన సంవత్సర వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా బొంబాయి రమేష్ నాయుడు చేతుల మీదుగా కేక్ కట్ చేయించి, శాలువాలు పులిహారలతో అభిమానులు కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. మండలంలోని పలు గ్రామాల ప్రజలు బొంబాయి రమేష్ నాయుడుకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాసా చంద్రమోహన్ బొంబాయి బ్రదర్ వెంకట నాయుడు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.